తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
గురువారం
05 ఫిబ్రవరి 2026
పేజీలు : 8



## మున్సిపల్ పోరులో 'డిజిటల్' హోరు..

### ఇంటింటికీ చేరేందుకు హైటెక్ దారిలో అభ్యర్థులు!




**చండూరు ఫిబ్రవరి 4 (జనంసాక్షి)**
మున్సిపల్ ఎన్నికల ప్రచార సరళి మారుతోంది. ఒకప్పుడు ఎన్నికలంటే కేవలం మైకుల మోత, కరపత్రాల పంపిణీ, గోడల మీద రాతలు మాత్రమే కనిపించేవి. కానీ, మారుతున్న కాలానికి అను గుణంగా ఇప్పుడు అభ్యర్థులు తమ ప్రచార శైలిని పూర్తిగా మార్చేశారు. సాంకేతికతను జోడించి 'డిజిటల్' బాట పడుతున్నారు.వాల్ పోస్టర్లకు కాలం చెల్లింది. గతంలో ఎన్నికలొచ్చాయంటే చాలు.. వీధులన్నీ వాల్ పోస్టర్లు, బ్యానర్లు, జెండాలతో నిండిపోయేవి. కానీ ఇప్పుడు అభ్యర్థులు పాతకాలపు వాల్ పోస్టర్ల కంటే, నయా ట్రెండ్ అయిన సోషల్ మీడియాకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. గోడల మీద రాతల కంటే, ఓటరు చేతిలోని స్మార్ట్ ఫోన్ ద్వారా వారిని చేరడమే సులభమని భావిస్తున్నారు. సోషల్ మీడియానే ప్రధాన అస్త్రం ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ వంటి మాధ్యమాల ద్వారా ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. అభ్యర్థులు తమ ప్రణాళికలను, హామీలను ఆడియో, వీడియో సందేశాల రూపంలో ఓటర్లకు చేరవేస్తున్నారు. ముఖ్యంగా యువతను ఆకట్టుకోవడానికి షార్ట్ వీడియోలు, రీల్స్ చేస్తూ ప్రచారంలో దూసుకెళ్తున్నారు.ప్రత్యేక ఏజెన్సీలు.. సినిమా పాటల జోరు కేవలం సందేశాలే కాకుండా, ఓటర్లను ఆకర్షించేం దుకు ప్రత్యేక ప్రచార ఏజెన్సీలను అభ్యర్థులు ఆశ్రయిస్తున్నారు.తమ కోసం ప్రత్యేకంగా సొంత పాటలు రికార్డు చేయిస్తున్నారు. జనంలో క్రేజ్ ఉన్న సినిమా పాటల ట్యూన్లకు పేరడీలు కట్టిస్తున్నారు ఆటోమేటెడ్ వాయిస్ కాల్స్ ద్వారా అభ్యర్థుల గొంతును నేరుగా ఓటర్లకు వినిపిస్తున్నారు.టెక్నాలజీ కోసం భారీగా ఖర్చు టెక్నాలజీ సాయంతో ఇంటింటికీ, మనిషి మనిషికీ చేరువయ్యేందుకు అభ్యర్థులు వెనకాడటం లేదు. డిజిటల్ ప్రచారం కోసం లక్షల్లో ఖర్చు చేస్తున్నారు. సామాజిక మాధ్యమాల్లో బూస్టింగ్ ఇవ్వడం ద్వారా తక్కువ సమయంలో ఎక్కువ మందికి తమ గుర్తును, అజెండాను చేరవేస్తున్నారు.మొత్తానికి మున్సిపల్ ఎన్నికల ప్రచారం ఇప్పుడు సంప్రదాయ పద్ధతులను వీడి, సరికొత్త పుంతలు తొక్కుతూ హైటెక్ హంగులతో సాగుతోందని చెప్పవచ్చు.



## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**సూర్యాపేట(జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని వైట్ హౌస్ లో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్ సమక్షంలో సూర్యాపేట మున్సిపాలిటీ 31వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కొండపల్లి దిలీప్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు వెన్న శ్రీనివాస్ రెడ్డి కవిత, గుండు స్వరూప్ రెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీలో బుధవారం చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరడం హర్షణీయమని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కొరకు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు గోదాల రంగారెడ్డి,జావేద్, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, వీరేందర్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు యూరియాను అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఘోర వైఫల్యం

చిలుకూరు,ఫిబ్రవరి 04(జనంసాక్షి):
మండల కేంద్రములోని కోదాడ టు హుజూర్నగర్ జాతీయ రహదారిపై సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో యూరియా సమస్యను పరిష్కరించాలని రాస్తారోకో నిర్వహించారు. రైతులకు యూరియాను అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా ఘోర వైఫల్యం చెందాయని సిపిఐ నాయకులు ఆరోపించారు. ఆయా మండలాలకు సంబంధించిన రైతులకు వారి మండలానికి సంబంధించిన సొసైటీల ద్వారానే రైతులకు యూరియా అందించాలని డిమాండ్ చేశారు. రైతులు యూరియాను తీసుకోవడం కోసం ప్రభుత్వాలు కొత్త యాప్ ను తీసుకువచ్చి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఈ యాప్ ద్వారా ఆన్లైన్లో యూరియాను రైతులు బుక్ చేసుకోవడం చాలా సమస్యగా మారిందని అన్నారు. ప్రతి రైతుకి ఆండ్రాయిడ్ మొబైల్ ఉంటేనే ఆన్లైన్లో బుక్ చేసుకోవడం సాధ్యం అవుతుందని ఈ ఆండ్రాయిడ్ మొబైల్ గురించి అవగాహన లేనటువంటి రైతులు మరియు ఆర్థికంగా ఖరీదైనటువంటి మొబైల్ ఫోన్లు కొనుగోలు చేయలేని రైతులు తీవ్రస్థాయిలో ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించకపోతే భవిష్యత్తులో ఉద్యమాలు తీవ్ర స్థాయిలో ఉంటాయని హెచ్చరించారు. రాస్తారోకో నిర్వహిస్తుండగా చిలుకూరు మండల అగ్రికల్చర్ ఆఫీస్ కి సంబంధించినటువంటి ఉద్యోగులు అక్కడికి వచ్చి సిపిఐ నాయకులతో మాట్లాడి రైతులకు సంబంధించిన యూరియా సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి షేకు సాహెబ్ అలీ, చిలువేరు ఆంజనేయులు, మండవ అచ్చయ్య, కస్తూరి సైదులు, పిల్లుట్ల కనకయ్య, దొంతగాని వీరస్వామి, మాదారపు వెంకటేశ్వర్లు, దొడ్డ నాగేశ్వర్ రావు, పిల్లుట్ల కృష్ణయ్య, మాదాసు చిన్న ముత్యాలు, టైలర్ సైదులు, బాలేబోయిన రవి, సిద్దేల రాములు, కొండ శేషయ్య, కందుకూరి పెద్ద వెంకటేశ్వర్లు, బొడ్డు కాశయ్య, కాసాని అంజయ్య, హోటల్ జాని, మాదాసు ప్రశాంత్, గోసు శంభయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల ఉల్లంఘనకు పాల్పడితే చట్టపరంగా చర్యలు..

### నేరేడుచర్ల పిఎస్ ను ఆకస్మిక తనిఖీ : జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్

**నేరేడుచర్ల (జనంసాక్షి)**
నేరేడుచర్ల మున్సిపాలిటీ కేంద్రంలో జరుగుతున్న ఎన్నికలకు సంబంధించి పటిష్ట ఏర్పాట్లు చేసుకోవాలని ముందుగానే పోలింగ్ కేంద్రాలను,వాటి పరిసరాలను పరిశీలించుకోవాలని జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ ఆదేశించారు. మంగళవారం రోజున నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ నిర్వహణ రికార్డుల నిర్వహణను పరిశీలించారు. ఎన్నికల నిర్వహణ అధికారులతో సమన్వయంగా పనిచేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కృషి చేయాలని సూచించారు. ఓటర్లు ప్రలోభాలకు గురికాకుండా అక్రమ రవాణా అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉంచాలని, మున్సిపాలిటీ పరిధిలో పౌరులు ఎన్నికల నియమావళికి కట్టుబడి నడుచుకోవాలని ఎన్నికల ఉల్లంఘనకు పాల్పడితే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని.గత ఎన్నికల్లో




నేరాలకు పాల్పడ్డ వారిపై సమస్యలు సృష్టించే అవకాశం ఉన్న వ్యక్తులపై పోలీసు నిఘా ఉంచాలని కోరారు.మున్సిపల్ వార్డుల ఎన్నికలకు బరిలో ఉన్న అభ్యర్థులు నిబంధనల ప్రకారం ప్రచారం చేసుకోవాలని ప్రజలను ప్రలోభాలకు గురి చేయ కూడదని సూచించారు.పోలీస్ సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని రాష్ట్ర పోలీస్ శాఖ నూతనంగా చేపట్టిన ఇంటి వద్ద నుండే ఎఫ్ఐఆర్ అనే కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఎస్పీ, వెంట స్థానిక ఎస్సై రవీందర్, సిబ్బంది ఉన్నారు.

## 10వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బింగి నరేష్‌ను గెలిపించాలి

### ప్రచారం లో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**భువనగిరి, ఫిబ్రవరి 4(జనంసాక్షి)**
భువనగిరి పట్టణం 10వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బింగి నరేష్ ను గెలిపించాలని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కోరారు. భువనగిరి పట్టణం హౌసింగ్ బోర్డ్ కాలనీలో కాంగ్రెస్ అభ్యర్థి ఇంటింటికి ప్రచారం నిర్వహించగా ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కుంభం హాజరై మాట్లాడారు హౌసింగ్ బోర్డు కాలనీ అభివృద్ధి కాంగ్రెస్ హయాంలోనే జరిగిందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బింగి నరేష్ హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.





కొప్పోలు లో శ్రీ పార్వతి సమేత బుగ్గ రామలింగేశ్వర ఆలయంలో

## మహా రుద్రాభిషేకం వైభవంగా నిర్వహణ

**గుర్రంపోడ్, ఫిబ్రవరి 4 ,జనం సాక్షి**

నల్గొండ జిల్లా, గుర్రంపోడు మండలం, కొప్పోలు గ్రామంలోని పురాతన శ్రీ పార్వతి సమేత బుగ్గ రామలింగేశ్వర స్వామివారి దేవస్థానంలో బుధవారం నిర్వహించిన ద్వాదశ జ్యోతిర్లింగాలకు మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం, మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక వేడుకకు స్థానిక భక్తులు, పరిసర గ్రామాల ప్రజలు వేలాదిగా హాజరయ్యారు. ఆలయ ప్రాంగణం శివనామస్మరణతో మారుమోగింది.

మాజీ సర్పంచ్ గురుస్వామి తిరుగుడు లింగారెడ్డి, జ్యోతి దంపతుల ఆధ్వర్యంలో నిర్వాహకులు అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టారు. ఆలయ కమిటీ చైర్మన్ పరమేష్ గౌడ్ ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా బూసిరెడ్డి పాండురంగారెడ్డి, మన్యం రంజిత్ యాదవ్ పాల్గొనగా, గుర్రంపోడు ఎమ్మార్వో (తహసీల్దార్) కరుణశ్రీ, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ బొడ్డు నగేష్ హాజరయ్యారు. స్థానిక ప్రజాప్రతినిధులలో సర్పంచ్ మారపాక శంకర్ పాల్గొన్నారు. విచ్చేసిన అతిథులకు ఆలయ కమిటీ, నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. ప్రముఖ వేద పండితుల బృందం ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరిగాయి. ప్రధాన పూజారులుగా అనేపర్తి రామకృష్ణ శర్మ, శివాజీ శర్మ వ్యవహరించగా, వైదిక పండితులుగా సాయి చక్రధర్ శర్మ, పులి రోహిత్ శర్మ మంత్రోచ్ఛారణల మధ్య రుద్రాభిషేకాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. భజన బృందాలు భక్తి పాటలు, శివ కీర్తనలతో భక్తులను అలరించారు. భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈ రోజు జరిగిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం ఈ నెల 15వ తేదీన రాబోయే మహా శివరాత్రి పండుగకు నాంది పలికినట్లయింది.

## లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేయాలని గ్రామ సభలో తీర్మానం

### ఆమోదం తెలిపిన సర్పంచ్ వార్డు సభ్యులు

**పెన్ పహాడ్ ఫిబ్రవరి 04 (జనంసాక్షి) :**

గిరిజన తండాల్లోని వ్యవసాయ రైతులకు ప్రజల తాగునీటి అవసరాలకు ఎంతో కాలంగా నాగార్జునసాగర్ ఎడమ కాలువకు అనుబంధంగా ఉన్న మహాత్మా గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ ధూపాడ్ నుండి తండాలకు లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేయడం కోసం తొలి అడుగు పడింది ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఎవరు పట్టించుకోకపోవడంతో ఈ కార్యము ముందుకు సాగలేదని చెప్పాలి, ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటుకు బుధవారం గ్రామంలో నూతనంగా ఎన్నికైన ధారావత్ కవిత రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన గ్రామసభలో లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ సర్పంచ్ తో పాటు వార్డు సభ్యులు తీర్మానాన్ని చేశారు. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా గ్రామ పరిధిలోని న్యూ బంజారా హిల్స్, సీతమ్మ తండా, ఎల్లప్పకుంట తండా తో పాటు 12 తండాలకు సాగు తాగునీరు అందే అవకాశం ఉందిని ఈ తీర్మానాన్ని ప్రభుత్వ అధికారులకు, నాయకులకు తెలియజేయునట్లు సర్పంచ్ కవిత తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ అభివృద్ధి ప్రణాళికను గ్రామ సభలో ప్రజలకు వివరించడం జరిగిందని, లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా సాగునీటి సమస్యకు పరిష్కారం లభించి రైతులకు మేలు చేకూరుతుందని ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు ఈ ప్రణాళిక పై మొదటిగా తీర్మానం చేసిన సర్పంచ్ కవితకు ఆయా తండాల, గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేష్,ఉపసర్పంచ్ బానోతు శివకృష్ణ, వార్డు సభ్యులు బుజ్జి, సక్రామ్, రవి, జానమ్మ, అంబాలి, కవిత, బీమా, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు...



# పోచంపల్లి మున్సిపల్ బరిలో అభ్యర్థులు వీరే

## 84 నామినేషన్లకు 44 ఉపసంహరణలు

**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 4 (జనంసాక్షి):** పురపాలక ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియతో పాటు ఆయా రాజకీయ పార్టీల బీఫారాల అందజేత మంగళవారంతో ముగిసింది. పోచంపల్లి మున్సిపాలిటీలోని 13 వార్డులకు గాను మొత్తం 84 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా, వారిలో 44 మంది తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో 13 వార్డులకు కలిపి 40 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు.

వార్డు వారీగా అభ్యర్థులు:

1వ వార్డు:
గుండ్ల నవనీత (కాంగ్రెస్), సన్న లలిత (బీఆర్ఎస్), శ్రీరామ్ మంజుల (బీజేపీ)

2వ వార్డు:
కొండమడుగు ఎల్లస్వామి (కాంగ్రెస్), కొండమడుగు రవి (బీఆర్ఎస్), కొండమడుగు ఉప్పలయ్య (బీజేపీ)

3వ వార్డు:
రావుల జంగయ్య (కాంగ్రెస్), ఏనుగు జంగారెడ్డి (బీఆర్ఎస్)

4వ వార్డు:
నల్ల నాగేశ్వర్ (కాంగ్రెస్), చెరుకు వెంకటేశం (బీజేపీ), పెద్దల చక్రపాణి (బీఆర్ఎస్)

5వ వార్డు:
బాత్క లింగస్వామి (బీఆర్ఎస్), బాత్క శంకర్ (కాంగ్రెస్), బడుగు శ్రీకాంత్ (బీజేపీ)

6వ వార్డు:
గంజి జయమ్మ (కాంగ్రెస్), కర్నాటి వరలక్ష్మి (బీఆర్ఎస్), దోర్నాల సంగీత (బీజేపీ)

7వ వార్డు:
మంగళపల్లి లావణ్య (కాంగ్రెస్), రాపోలు కావ్య (బీఆర్ఎస్), సీత మానస (బీజేపీ)

8వ వార్డు:
దేవరాయ కుమార్ (కాంగ్రెస్), దేవరాయ శివలింగం (బీఆర్ఎస్)

9వ వార్డు:
భోగ భానుమతి (కాంగ్రెస్), జెల్ది అంజమ్మ (బీఆర్ఎస్), వలందాస్ మాధవి (బీజేపీ)

10వ వార్డు:
చేరాల లహరి (బీఆర్ఎస్), కొయ్యడ రజిని (కాంగ్రెస్), తంగెళ్ల అండాలు (బీజేపీ)

11వ వార్డు:
కుడికాల రాంనరసింహ (కాంగ్రెస్), కుడికాల అఖిల (బీఆర్ఎస్), కొంగరి బాల నరసింహ (బీజేపీ)

12వ వార్డు:
తడక వెంకటేశ్వర్లు (కాంగ్రెస్), గుండు మధు (బీఆర్ఎస్), ఈడెం సాయి కృష్ణ (బీజేపీ)

13వ వార్డు:
సురపల్లి రాధిక (కాంగ్రెస్), చింతకింది శ్వేత (బీఆర్ఎస్), చెరుకు నికిత (బీజేపీ)

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు అన్ని వార్డుల్లో పోటీ చేస్తుండగా, బీజేపీ 3వ మరియు 8వ వార్డులను మినహాయించి మిగతా అన్ని వార్డుల్లో అభ్యర్థులను నిలిపింది. సీపీఐ(ఎం) పార్టీ కేవలం 4వ వార్డులో మాత్రమే పోటీ చేస్తోంది.

# చీదేళ్ల జాతరలో కబడ్డీ ట్రాక్టర్ రివర్స్ పోటీలు ప్రారంభం

❑నాలుగవ రోజుకు చేరిన శ్రీ లక్ష్మి తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతర

❑చెట్ల ముకుందాపురం గ్రామంలో ఉత్సవ విగ్రహాల ఊరేగింపు



**పెన్ పహాడ్ ఫిబ్రవరి 04 (జనంసాక్షి) :** మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మి తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతర సందర్భంగా రాష్ట్ర స్థాయి కోలాట పోటీలు కొనసాగుతుండగా రాష్ట్రస్థాయి ఇన్విటేషన్ కబడ్డీ పోటీలు, ట్రాక్టర్ రివర్స్ పోటీలు బుధవారం ప్రారంభమయ్యాయి ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన కబడ్డీ మహిళా, పురుష క్రీడాకారులు పోటీల్లో పాల్గొని క్రీడల్లో వారి ప్రతిభతో సూపరులకుఆ నందోత్సవాన్ని అందించారు జాతర నాలుగవ రోజుకు చేరుకోగా జాతరకు విచ్చేసిన భక్తులతో ఆలయ ప్రాంగణం పోటెత్తింది భక్తిశ్రద్ధలతో భక్తులు అందించిన పూజలను దేవత మూర్తులు అందుకున్నారు జాతర పరిధిలోని చెట్ల ముకుందాపురం గ్రామంలో సర్పంచ్ పొనుగోటి నరేందర్ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మి తిరుపతమ్మ గోపయ్య స్వాముల ఉత్సవ విగ్రహాలను గ్రామంలో పురవీధుల గుండా బాజా భజంత్రీల నడుమ కోలాటాలతో ఘనంగా ఊరేగింపు నిర్వహించారు అనంతరం అందంగా ముస్తాబు చేసిన ప్రభ బండ్లతో ఆలయానికి చేరుకొని ఉత్సవ విగ్రహాలను స్థానిక పూజారుల, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయంలోకి ప్రవేశింపజేశారు ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది కాగా నెల్లూరు వారి ఆధ్వర్యంలో డీ జోడి వారిచే డాన్స్ బేబీ,గోపి మెగా ఈవెంట్స్ నరసరావుపేట లైటింగ్ ప్రభ స్టేజి ద్వారా కల్చరల్ ప్రోగ్రామ్స్ రాత్రి కాల సమయంలో నిర్వహించనున్నట్లు స్థానిక సర్పంచ్ వరికల్లు పద్మ శ్రీనివాసు, ఆలయ కమిటీ చైర్మన్ రణబోతు శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ కీర్తి యలమంచయ్య తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచులు దేవరం ప్రభాకర్ రెడ్డి, రాంపంగు భవాని శ్రీనివాస్, వివిధ పార్టీల నాయకులు ఎడ్ల వెంకటరెడ్డి, కొండమీది గోవిందరావు,మోదాల వెంకటేశ్వర్లు, అనంతల సతీష్, మిర్యాల వెంకటేశ్వర్లు, సింగం వెంకన్న, మామిడి వెంకటయ్య, గడ్డం రాజశేఖర్, గుండు శ్రీను, వరకాల గడ్డయ్య, అన్నదేవర సతీష్, తాళ్లూరి లక్ష్మీనారాయణ, నాగేంద్రబాబు, నాగరాజు, కృష్ణయ్య, సతీష్, వీరాంజనేయులు, గోపాల్, కృష్ణ,హరీష్,శంకర్, అంజి,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిక

**సూర్యాపేట(జనంసాక్షి):**

సూర్యాపేట పట్టణంలోని 10వ వార్డు కుప్పిరెడ్డి గూడెంలో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి సమక్షంలో నాయకురాలు కనుకు రేణుక కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండీ.అంజద్ అలి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పందిరి మల్లేష్ గౌడ్, నాయకులు కనుకు వెంకన్న, ఆదిమల్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి మచ్చ అశోక్

**పెన్ పహాడ్ పిబ్రవరి 04 (జనంసాక్షి) :**



అడ్వకేట్ ప్రొడక్షన్ ఆక్ట్ ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన హైకోర్టు ప్రాక్టీస్ న్యాయవాది మచ్చ అశోక్ అన్నారు బుధవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ మంగళవారం న్యాయవాది అనుమానాస్పద రీతిలో మరణించిన ఘటనపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నట్టు తెలిపారు తెలంగాణలో న్యాయవాదులపై దాడులు పెరుగుతున్నాయని,తమ రక్షణ కోసం ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ను రాష్ట్రంలో వెంటనే అమలు చేయాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రాక్టీస్ న్యాయవాదులు ర్యాలీలు నిర్వహించారని చేవెళ్ల కోర్టు న్యాయవాది స్వప్నకు 50 లక్షల ఎక్స్‌గ్రేసియా ప్రభుత్వం ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు న్యాయవాదులకే రక్షణ లేకపోతే సామాన్య ప్రజలకు రక్షణ ఎలా ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు న్యాయవాదులపై దాడులకు పాల్పడిన వారిని ప్రభుత్వం వెంటనే శిక్షించాలని కోరారు.

### స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో

# ఘనంగా జాతీయ బాలిక దినోత్సవ వేడుకలు

**ఆడపిల్లలు ధైర్యంగా ముందడుగు వేస్తే ఏదైనా సాధించవచ్చు, ఆకాశమే హద్దు - అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ ఐ ఎ ఎస్**

**"బేటీ బచావో - బేటీ పడావో కేవలం నినాదం కాదు.**

**ఆడపిల్లలను కాపాడుతూ, చదివించి, ఉన్నత స్థాయికి చేర్చడమే మా లక్ష్యం: జిల్లా సంక్షేమ అధికారి డా. వేల్పుల విజేత**

**ఖమ్మం, జనవరి 04 (జనం సాక్షి)** జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా ఖమ్మం ఐ డి ఓ సి కలెక్టరేట్‌లో స్త్రీ, శిశు , దివ్యాంగ, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సంక్షేమ అధికారి డా. వేల్పుల విజేత నేతృత్వంలో జాతీయ బాలిక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ హాజరై, బాలికల హక్కులు, రక్షణ, సాధికారతపై అద్భుతమైన సందేశాన్ని అందించారు. చిల్డ్రన్స్ హోమ్ ? బాలల సదనం నుంచి వచ్చిన చిన్నారులు వెల్‌కమ్ డాన్స్‌తో ముఖ్య అతిథులను ఘనంగా స్వాగతించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. కే.జీ.బీ.వి విద్యార్థినులు "గుడ్ టచ్ ? బ్యాడ్ టచ్" అంశంపై ప్రదర్శించిన అవగాహన స్కిట్ అందరినీ ఆకట్టుకుని, ఆలోచింపజేసింది. అంగన్‌వాడీ చిన్నారులు నిర్వహించిన వెల్ బేబీ షో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పాటలు, ఆటలు, జిల్లాలు, రాష్ట్రాల పేర్లు, అధికారుల పేర్లు చెప్పుతూ తమ ప్రతిభను ప్రదర్శించిన విధానం అందరినీ మంత్రముగ్ధులను చేసింది. ముఖ్యంగా వారి జ్ఞాపకశక్తి అదనపు కలెక్టర్ శ్రీజ మేడంను విశేషంగా ఆకర్షించింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్రీజ మాట్లాడుతూ, "ఆడపిల్లలు అన్ని రంగాల్లో ముందుండాలి. తల్లి దండ్రులు చిన్ననాటి నుంచే అమ్మాయి? అబ్బాయి అనే తేడా లేకుండా సమాన విలువలు, నైపుణ్యాలు నేర్పాలి. బాల్యదశ నుంచే ధైర్యంగా, బాధ్యతగా జీవితం ఎదుర్కొనేలా మార్గనిర్దేశం చేయాలి. జిల్లాలో చిన్నారి ప్రోగ్రామ్ ద్వారా బాలికల రక్షణకు చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయం" అని ప్రశంసించారు. జిల్లా సంక్షేమ అధికారి వేల్పుల విజేత మాట్లాడుతూ, "బేటీ బచావో – బేటీ పడావో కేవలం నినాదం కాదు. ఆడపిల్లలను కాపాడుతూ, చదివించి, ఉన్నత స్థాయికి చేర్చడమే మా లక్ష్యం. మా శాఖ ద్వారా ప్రతి బాలికకు భద్రత, రక్షణ, మద్దతు అందిస్తూ వారి లక్ష్య సాధనకు భరోసాగా నిలుస్తాం" అని తెలిపారు.





ఈ సందర్భంగా కేజీబీవీ, ట్రైబల్ వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్ గురుకులాలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థినులు ఉత్తేజభరితమైన ప్రసంగాలు చేశారు. వివిధ పాఠశాలల విద్యార్థినుల నృత్యాలు, పాటలు కార్యక్రమానికి మరింత శోభను చేకూర్చాయి. నిరుపేద కుటుంబానికి చెందిన, తండ్రి లేకుండా తల్లితో కలిసి కష్టాల్లో చదువుతూ ప్రతిభ కనబరుస్తున్న ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాల విద్యార్థిని కె . ఐశ్వర్యకు రూ. 10,000ల ప్రోత్సాహక చెక్కును అదనపు కలెక్టర్ శ్రీజ మేడం చేతుల మీదుగా అందజేశారు. ఖమ్మం జిల్లా కేజీబీవీలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలల విద్యార్థినులకు చదువు, క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారికి సర్టిఫికెట్లు, మెమెంటోలు అందజేశారు. అనంతరం జిల్లా అధికారులు, సీడీపీఓలను జిల్లా సంక్షేమ అధికారి సన్మానించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ గుంటుపల్లి భారతీ రాణి , సభ్యులు లక్ష్మణ్ , అన్ని ప్రాజెక్టుల సీడీపీఓలు బాల త్రిపుర సుందరి, మెహరున్నీసా, దయామణి, కవిత,కమల ప్రియా, వీరభద్రమ్మ, శారదశాంతి, రత్నకుమారి, నవ్యశ్రీ, వివిధ ప్రాజెక్టు ల సూపర్వైజర్లు, జి సి డి ఓ రూబీ , డీసీపీఓ విష్ణువందన , సఖి, డీ.వీ యాక్ట్, బాలల సదనం, వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్, పోషణ అభియాన్, మహిళా శక్తి కేంద్రం కోఆర్డినేటర్ సమ్రీన్, ఇతర అధికారులు, సిబ్బంది, వివిధ పాఠశాలల నుంచి వచ్చిన సుమారు 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు.



# నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్

**చిలుకూరు,ఫిబ్రవరి 04(జనంసాక్షి):** మండలంలోని జెర్రిపోతులగూడెం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ షేక్ లాలా ఈ రోజు తన ఆటోలో ప్రయాణించిన షేక్ జమిల అనే మహిళ హ్యాండ్ బ్యాగ్ ను ఆటోలో మరిచిపోవడంతో చిలుకూరు పోలీస్ స్టేషన్ కు వచ్చి 21000 రూపాయలు గల హ్యాండ్ బ్యాగ్ ను ఎస్ఐకి అప్పగించారు. ఎస్ఐ బాధితురాలు అయిన షేక్ జమిల అడ్రస్ తెలుసుకొని ఆమెను పోలీస్ స్టేషన్ పిలిచి ఆమె హ్యాండ్ బ్యాగ్ ను ఆమెకు అప్పగించారు. నిజాయతి చాటుకున్న ఆటోడ్రైవర్ షేక్ లాలాను పలువురు అభినందించినారు.

# ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

**ఇండేన్ గ్యాస్ సేల్స్ ఆఫీసర్ జి. ప్రవీణ్ కుమార్, ఇండేన్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ గిరిధర్ రెడ్డి**

**నూతనకల్ ఫిబ్రవరి 4 ( జనంసాక్షి)** మండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథక లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేయడం జరిగింది ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని మధ్యవర్తులను కాకుండా నేరుగా ఏజెన్సీ ద్వారా ఈ అవకాశాన్ని పొందాలని ప్రవీణ్ కుమార్ ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో శ్రీ ఆంజనేయ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది ఉపేందర్, మహేష్, ఉపేందర్,అశోక్ యాదవ్, ఎల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



# పాత్రికేయుల కుటుంబాలకు అండగా ఉంటాం

**విలువలతో కూడిన జర్నలిజానికే ప్రజాదారణ : శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**

**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 4 (జనంసాక్షి):** పాత్రికేయులు సామాజిక బాధ్యతతో విలువలతో కూడిన జర్నలిజాన్ని మాత్రమే చేయాలని విలువలతో కూడిన జర్నలిజానికి మాత్రమే ప్రజాదారణ ఉంటుందని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్ నాంపల్లి మీడియా అకాడమీ ప్రధాన కార్యాలయంలో మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రముఖ పాత్రికేయుల చిరుపుస్తక (మోనోగ్రాఫ్) ఆవిష్కరణ ఇటీవల మరణించిన పాత్రికేయుల కుటుంబాలకు లక్ష రూపాయల చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, అతిథిగా కె. కేశవరావు హాజరయ్యారు. ప్రముఖ జర్నలిస్టుల చిరుపుస్తకాల (మోనోగ్రాఫ్స్) పుస్తకాలను ఆయన ఆవిష్కరించారు. అనంతరం మృతి చెందిన జర్నలిస్ట్ కుటుంబ సభ్యులకు లక్ష రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా ప్రతినిధులని తెలిపారు. నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్ర గొప్పదన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. దేశ అన్ని వ్యవస్థలలో మార్పులు వచ్చిన విధంగా మీడియా వ్యవస్థలో చాలా మార్పు వచ్చిందని తెలిపారు. యూట్యూబ్, డిజిటల్ మీడియా సంస్థలు ఎక్కువగా పెరగడం వలన మంచి కన్న చేడు ఎక్కువగా దుష్ప్రచారం జరుగుతుందని ఆయన చెప్పారు. కొందరు నాయకులు కొన్ని మీడియా సంస్థల్లో పని చేసేవారి బాషా సరిగ్గలేదని వారిని కంట్రోల్ చేయాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. భావి తరాలకు మంచి భవిష్యత్తు కల్పించే విధంగా జర్నలిస్టులు పని చేయాలని ఆయన ఆకాంక్షించారు. రాజకీయ నాయకుల కోసం మీడియా పని చేయకూడదన్నారు. సమాజంలో ఉన్న తప్పులను వేలెత్తి చూపుతూ తగిన ఆధారాలు నిర్ధారించుకున్న తర్వాతనే విమర్శాత్మకంగా వార్తలు ఉండాలన్నారు. ప్రభుత్వాలను, ప్రభుత్వ అధికారులను ప్రశ్నించే మొదటి వ్యవస్థ జర్నలిజం మాత్రమే అన్నారు. అలాంటి గొప్ప ఉన్నతమైన జర్నలిజాన్ని తెలంగాణ రాష్ట్రంలో అన్ని విధాలుగా ఆదుకుంటామని భవిష్యత్తులో పాత్రికేయుల సమస్యలను పరిష్కరించి పాత్రికేయులకు కావలసిన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేస్తామన్నారు.



# చండూరు మున్సిపల్ పీఠం బీఆర్ఎస్‌దే : మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల

**చండూరు ఫిబ్రవరి 4 (జనంసాక్షి)** చండూరు మున్సిపల్ పీఠం కచ్చితంగా భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) కైవసం చేసుకుంటుందని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా మునుగోడు నియోజకవర్గం, చండూరు మున్సిపాలిటీలో చేసిన అభివృద్ధి శూన్యమని ఆయన విమర్శించారు. బుధవారం చండూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అభివృద్ధిని గాలికొదిలేశారు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తాను మంజూరు చేయించిన నిధుల్లో రూ. 6 కోట్లను ప్రస్తుత ఎమ్మెల్యే ఇంకా ఖర్చు చేయలేకపోతున్నారని కూసుకుంట్ల ఆరోపించారు. అవగాహన లోపం వల్ల చండూరులోని డబుల్ రోడ్డు పనులు అస్తవ్యస్తంగా మారాయని, అధికారులతో సమీక్ష నిర్వహిస్తే పనులు పూర్తవుతాయని, కానీ ఎమ్మెల్యేకు ఆ ధ్యాస లేదని మండిపడ్డారు. రాని మంత్రి పదవి కోసం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాకులాడుతున్నారే తప్ప, నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోవడం లేదని ఎద్దేవా చేశారు. ప్రజలు చేతగాని ఎమ్మెల్యేను గెలిపించుకున్నామని బాధపడుతున్నారని అన్నారు. బెదిరింపు రాజకీయాలు మానుకోవాలి మున్సిపల్ ఎన్నికల సర్వే రిపోర్టులన్నీ బీఆర్ఎస్ పార్టీకే అనుకూలంగా ఉన్నాయని, అందుకే కాంగ్రెస్ పార్టీ రెండు ఎక్స్ అఫీషియో ఓట్లను చండూరులో పెట్టుకుందని కూసుకుంట్ల తెలిపారు. ఓటమి భయంతో కాంగ్రెస్ నాయకులు తమ అభ్యర్థులను ప్రచారం చేయనివ్వకుండా



బెదిరింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ డబ్బు సంచులను నమ్ముకుంటే, తాము ప్రజలను నమ్ముకున్నామన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు కావాలంటే కాంగ్రెస్‌ను ఓడించి, బీఆర్ఎస్ కౌన్సిలర్లను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం మున్సిపాలిటీలోని 1వ, 3వ వార్డులకు చెందిన వివిధ పార్టీల నుండి సుమారు 60 మంది నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న, పట్టణ అధ్యక్షుడు కొత్తపాటి సతీష్, బొడ్డు సతీష్ గౌడ్, గోపిడి వెంకట్ రెడ్డి, చొప్పరి దశరథ, సామ యాదవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్పందన జూనియర్ కళాశాలలో

# ఘనంగా ఫేర్వెల్ డే వేడుకలు..



**నేరేడుచర్ల (జనంసాక్షి) :** పట్టణంలోని స్పందన జూనియర్ కళాశాలలో ఫేర్వెల్ డే బుధవారం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా కళాశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎడవల్లి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఫిబ్రవరి 25 నుంచి నుంచి జరగబోయే ఇంటర్ వార్షిక ఫలితాలకు విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివి రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించాలని తల్లిదండ్రులకు కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం పలు సినీ పాటలకు, గేయాలకు కళాశాల విద్యార్థిని విద్యార్థులు వేసిన నృత్యాలు పలువురిని అలరించాయి. అనంతరం రాష్ట్రస్థాయిలో ఉత్తమ మార్కులు సాధించిన పలువురు కళాశాల విద్యార్థులను అభినందించి మెమెంటో అందజేశారు .ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ కట్ట ప్రవీణ్ రెడ్డి అధ్యాపకులు సతీష్ ,శ్రీధర్ , నాగ ప్రసాద్, శ్రీనివాస చారి, లింగారెడ్డి , నగేష్, వెంకటేశ్వర్లు, బాలకృష్ణ ప్రభాకర్, సైదిరెడ్డి ,ఆంజనేయులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న మాజీ చైర్మన్ చీదేటి వెంకటరెడ్డి..

**కనగల్లు, ఫిబ్రవరి 4 (జనంసాక్షి)** మారేపల్లి గ్రామంలో వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. బుధవారం బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆలయ ఉత్సవ కమిటీ, అధికారులు దేవతామూర్తులను రథోత్సవం పై ఆసీనులను చేసి గ్రామ పుర వీధుల గుండ ఊరేగింపు సమయంలో భజనలు, మేళ వాయిద్యాలు, కోలాటాల బృందాల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ మాజీ చైర్మన్ చీదేటి వెంకటరెడ్డి, ధర్వేశిపురం సర్పంచ్ రాయల శేఖర్ బ్రహ్మోత్సవాలలో పాల్గొనగా వారికి ఆలయ ఈవో అంబటి నాగిరెడ్డి స్వాగతించి అర్చకుడు శేష చార్యులచే గోత్రనామార్చన చేయించి దేవత మూర్తుల ఆశీస్సులతో తీర్థ ప్రసాదాలను వారికి అందజేశారు. వారి వెంట ఆలయ అధికారులు కే ఉపేందర్ రెడ్డి, జినుకుంట్ల నాగరాజు, రాజు, సిహెచ్ శ్రీకర్, గ్రామ ప్రజలు ఉన్నారు.





# కబడ్డీ క్రీడాకారిణి శ్రీజకు ఘన సన్మానం..

### జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొనడం గర్వకారణం..

**కోదాడ, ఫిబ్రవరి 4 (జనంసాక్షి):** ఖేలో ఇండియా కబడ్డీ అకాడమీ క్రీడాకారిణి, కేఆర్ ఆర్ కళాశాల విద్యార్థిని శ్రీజ హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన 72వ సీనియర్స్ మహిళా జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో తెలంగాణ రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించడం అభినందనీయమని కళాశాల ప్రిన్సిపాల్ హడస రాణి, కబడ్డీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నామా నరసింహ రావులు అన్నారు.బుధవారం కేఆర్ ఆర్ కళాశాల ప్రాంగణంలో శ్రీజకు పుష్పగుచ్చాలు అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ , క్రీడలలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి నుంచి జాతీయ స్థాయికి ఎదగడం యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. శ్రీజ మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ ఫ్రాన్సిస్,అధ్యాపకులు అప్పారావు, ఇస్మాయిల్, సైదిరెడ్డి, యాదమ్మ పాల్గొని క్రీడాకారిణిని అభినందించారు.




# బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్..

**కనగల్లు, ఫిబ్రవరి 4 (జనంసాక్షి)** మిర్యాలగూడలో సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ నేపథ్యంలో సభకు ఆటంకం కలగకుండా పోలీసులు బిఆర్ఎస్ నాయకులను హౌస్ అరెస్ట్ చేసి కనగల్లు పోలీస్ స్టేషన్కు తరలించారు. సొంత పూచికతపై వారిని సాయంత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు ఆయుధగోని యాదయ్య గౌడ్ మాటలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు అంటే రేవంత్ రెడ్డికి గుండెల్లో దడబుట్టిస్తుందని. పోలీసుల పహార లేనిదే ఏ బహిరంగ సభలో కూడా పాల్గొనే పరిస్థితి లేదని, పోలీసులచే మమ్ములను ఎక్కడికక్కడ నిర్బంధించడం హేమమైన చర్యగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి నిరంకుశ పాలనే తప్ప, ప్రజాస్వామ్య పాలన రాష్ట్రంలో కనిపించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బోయనపల్లి మాజీ సర్పంచ్ పగిళ్ల యాదయ్య, మార్తినేని గూడెం మాజీ సర్పంచ్ బండమీది రాము, టిఆర్ఎస్ నాయకులు దోమలపల్లి యాదగిరి, జినుకుంట్ల నరసింహ, బుడమర్లపల్లి ఉప సర్పంచ్ కందుల రమేష్, కందుల ప్రవీణ్, మామిడాల శివకుమార్, ఏ టెల్లి సైదులు, ఎటే ల్లి శంకర్ నాథ్, శిరసాల కిషన్, తదితరులు అరెస్ట్ అయిన వారిలో ఉన్నారు.

# ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి..

### వ్యవసాయ అధికారి బి అమరేందర్ గౌడ్..

**కనగల్లు, ఫిబ్రవరి 4 (జనం సాక్షి)** రాష్ట్ర ప్రభుత్వంరైతుల సంక్షేమం కోసం సబ్సిడీపై ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బెజవాడ అమరేందర్ గౌడ్ కోరారు. బుధవారం కనగల్లు మండల కేంద్రంలోని రైతు వేదిక లో ఫామ్ మెకానిజేషన్ పథకంలో భాగంగా రోటివేటర్లు, పవర్ స్ప్రేయర్లు సబ్సిడీపై రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కనగల్ సర్పంచ్ నర్సింగ్ మురళీధర్ గౌడ్, తురకపల్లి సర్పంచ్ కటికనేని నళిని, ఏ ఈ ఓ లు ఎన్ విజయలక్ష్మి, ఎం నవీన్, కే అభిలాష్ రెడ్డి, జై మౌనిక, జికీర్తన, లబ్ధిదారులు పాల్గొన్నారు.






# చండూరు మున్సిపల్ కౌంటింగ్ కేంద్రం నల్గొండకు తరలింపు

**చండూరు ఫిబ్రవరి 4 (జనంసాక్షి)** చండూరు మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రం మారినట్లు మున్సిపల్ కమిషనర్ మల్లేశం ఒక ప్రకటనలో తెలిపారు. మొదట చండూరులోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కౌంటింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినప్పటికీ, భద్రతా కారణాల దృష్ట్యా దీనిని నల్గొండకు మార్చినట్లు ఆయన పేర్కొన్నారు.నల్లగొండలోని సోషల్ వెల్ఫేర్ పాఠశాల ఈ కేంద్రంలో చండూరుతో పాటు చిట్యాల, దేవరకొండ మున్సిపాలిటీల ఓట్ల లెక్కింపు కూడా నిర్వహిస్తారు.ఈ మార్పును దృష్టిలో ఉంచుకుని అభ్యర్థులు, వారి ఏజెంట్లు నిర్ణీత సమయానికి నల్గొండలోని కొత్త కౌంటింగ్ కేంద్రానికి చేరుకోవాలని కమిషనర్ మల్లేశం సూచించారు.

# మున్సిపల్ ఎన్నికల వేళ కాంగ్రెస్కు గట్టి ఎదురుదెబ్బ..

**హాలియా, ఫిబ్రవరి 4 జనంసాక్షి:** మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. నల్గొండ జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, జిల్లా మాజీ డీసీసీ ప్రధాన కార్యదర్శి, జిల్లా కబడ్డీ సంఘం అధ్యక్షుడు, అనుముల మండలం హాలియా కు చెందిన కర్ణ నర్సిరెడ్డి బుధవారం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరారు.వీరితో పాటు హాలియా పట్టణం ఏడో వార్డుకు చెందిన చిట్టీపోలు నాగార్జున కూడా బిఆర్ఎస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారిని గులాబీ కండువాలు కప్పి బిఆర్ఎస్లోకి ఆహ్వానించి, నాగార్జునసాగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యుడు నోముల భగత్ కుమార్, హాలియా పట్టణ ఎన్నికల సమన్వయకర్త తిప్పన విజయ సింహ రెడ్డి, రాష్ట్ర నాయకులు రిక్కల ఇంద్రసేనారెడ్డి, సాదం సంపత్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు వడ్డే సతీష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దోరేపెల్లి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ చెన్ను సుందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ వర్ర వెంకట్ రెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ పొదిల్ల శ్రీనివాస్, సర్పంచ్ కూన్ రెడ్డి భాస్కర్ రెడ్డి, చిట్టిపోలు శ్రీనివాసులు, కురాకుల రవి, రావులపాటి ఎల్లయ్య, మధుసూదనాచారి, రిక్కల అచ్చిరెడ్డి, జింకల లింగయ్యతో పాటు పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా విమాన రథోత్సవం

**హాలియా జనంసాక్షి ఫిబ్రవరి 4** అనుముల మండలం మారుపెల్లి గ్రామంలోని శ్రీ పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో దేవాదాయ ధర్మ దయా శాఖ బ్రహ్మోత్సవాలు భాగంగా బుధవారం నాడు విమాన రథోత్సవం మారుపెల్లి గ్రామం పురవీధుల్లో స్వామివారు దర్శనమిచ్చారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శించుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వ డ్డ గోనిసరస్వతి లక్ష్మయ్య ఆలయ కార్య నిర్వహణ అధికారి నాగిరెడ్డి గ్రామ ఉపసర్పంచ్ గండికోట సతీష్ గ్రామపంచాయతీ సభ్యులు దేవాలయ మాజీ చైర్మన్ తిరుమల వెంకటాచార్యులు ఎం కొండలు గాడిద శ్రీకాంత్ వెంకన్న భక్తులు అధికలో పాల్గొని స్వామివారి రథోత్సవాన్ని తిలకించారు.



ప్రజలుకాంగ్రెస్ పై అసంతృప్తి మన అస్త్రం

# వైరా గడ్డపై ఎర్ర గులాబీ జెండాఎగరాలి

## ముఖ్య కార్యకర్తల సమావేశంలో పువ్వాడ అజయ్ కుమార్..



వైరా ఫిబ్రవరి 4 (జనంసాక్షి) వైరా టౌన్.. కాంగ్రెస్ పై ఉన్న అసంతృప్తి మన ప్రధాన అస్త్రమని తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు వైరా మున్సిపాలిటీ పరిధిలోని రేచర్ల బజార్లో కట్ట నరసింహ రావు ఇంటి వద్ద బుధవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైరా గడ్డపై ఎర్ర గులాబీ ఎగరాలని ఆకాంక్షించారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలు ఒకటి కూడా అమ్ములు చేయకపోవడం రైతు భరోసా ప్రతి పంటకు మధ్య ఇచ్చే భరోసా కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఓట్లకు ఓట్లకు మధ్య ఇస్తుందని ఈమధ్య అది కూడా ఇవ్వడం లేదని ఎద్దేవా చేశారు కౌలు రైతు కు ఇచ్చిన హామీలు అమలు కాలేదని అదేవిధంగా కళ్యాణ లక్ష్మి తులం బంగారం ఒక ఇంటికి చేరలేదని నిరుద్యోగ భృతి కౌలు రైతులకు ఇస్తారన్న 12000 నేటి వరకు అమలు కాలేదని రైతులకు సకాలంలో ఎరువులు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని అన్నారు అదేవిధంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం తో ప్రతి గడపకు బాకీ కార్డును పంపిణీ చేయాలని సూచించారు వైరా మున్సిపాలిటీలో గులాబీ దండు దండు కట్టాలని వామపక్షాలు మద్దతు మనకు కలిసి వచ్చే శుభ పరిణామం అని అన్నారు.ప్రతి అభ్యర్థి ఓటర్ను ప్రసన్నం చేసుకునేందుకు పలు విధాలుగా ప్రయత్నాలు చేయాలని అన్నారు అదేవిధంగా ముఖ్య కార్యకర్తలకు అభ్యర్థులకు దిశా నిర్దేశం చేశారు ప్రతి ఒక్క ఓటరు మనకు ముఖ్యమైనవి ప్రచారాల దూసుకుపోవాలని కోరారు ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల పనిచేయాలని కోరారు వైరా మున్సిపాలిటీ పై ఎర్ర గులాబీ జెండా ఎగరవేసేందుకు సిపిఐ సిపిఎం బిఆర్ఎస్ సిద్ధంగా ఉండాలని అన్నారు ఈ సమావేశంలో వైరా మాజీ శాసనసభ్యురాలు డాక్టర్ బానోత్ చంద్రావతి సుదా మాజీ చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ లకావత్ గిరిబాబు బానోత్ మంజుల మదన్ లాల్ సీనియర్ నాయకులు కట్ట కృష్ణార్జున రావు వనమా విశ్వేశ్వరరావు మండల పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు అప్పం సురేష్ బిఆర్ఎస్ చైర్మన్ అభ్యర్థి కట్ట స్వరూప రాణి సిపిఎం డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబుఆయా వార్డులు అభ్యర్థులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎరువుల దుకాణాలు తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి డి.పుల్లయ్య

ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 04 (జనంసాక్షి) ఖమ్మం జిల్లా వ్యవసాయ అధికారి గా డి.పుల్లయ్య (ఆఎ) బుధవారం ఖమ్మం రూరల్ మండలంలోని పలు ఎరువుల విక్రయ కేంద్రాలను తనిఖీ చేశారు. మండల వ్యవసాయ అధికారి (ఓఎ) ఉమా నగేష్ తో కలిసి ఆయన మద్దులపల్లి గ్రామంలోని ఎరువుల దుకాణాలను సందర్శించారు. ముఖ్యంగా, ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఫెర్టిలైజర్ యాప్' ద్వారా యూరియా విక్రయాలు జరుగుతున్న తీరును ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా యాప్ పనితీరు, సాంకేతిక అంశాలపై క్షేత్రస్థాయిలో రైతులతో నేరుగా ముచ్చటించి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఎరువుల పంపిణీలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, యాప్ ద్వారా పారదర్శకంగా విక్రయాలు సాగాలని అధికారులకు మరియు డీలర్లకు ఈ సందర్భంగా సూచించారు.



## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను బారి మెజారిటీ తో గెల్పించాలి

భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భువనగిరి, ఫిబ్రవరి 4(జనం సాక్షి) భువనగిరి పట్టణం లో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఇన్నికల ప్రచారం లో భాగంగా ఈ రోజు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పట్టణం లో ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలు పార్టీ అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ కార్యక్రమలో మరియు అభివృద్ధి చేస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో 12 వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూరి విజయలక్ష్మి వెంకటేష్ యాదవ్, 10 వార్డ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బింగి నరేష్,13 వార్డ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుర్రాల సంతోష్ శ్రీనివాస్, 29 వార్డ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోతంశెట్టి మంజూల వెంకటేశ్వర్లు,19 వార్డ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దాకూరి ప్రకాష్ సువర్ణ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రంథాలయం చైర్మన్ అవైస్ చిస్తీ, పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్, పోత్నాక్ ప్రమోద్ కుమార్, తంగళ్లపల్లి రవి కుమార్, ఈరపాక నర్సింహ, పడిగలప్రదీప్, బింగి బిక్షపతి, అమనాథ్ తదితరులు పాల్గున్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో సీపీఎం అభ్యర్థులను గెలిపించాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి



సూర్యాపేట(జనంసాక్షి): నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే సీపీఎం అభ్యర్థులను మున్సిపల్ ఎన్నికల్లో గెలిపించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.మున్సిపల్ ఎన్నికల్లో సూర్యాపేట, కోదాడ, హుజూర్ నగర్, నేరేడుచర్ల, తిరుమలగిరి మున్సిపాలిటీలో కలిపి 11 వార్డులలో పోటీ చేస్తున్నట్లు తెలిపారు.మున్సిపల్ ఎన్నికల్లో సీపీఎం అభ్యర్థులను గెలిపిస్తే మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ప్రజా సమస్యలపై గళం విప్పుతారని అన్నారు.అవినీతి రహిత పాలన కమ్యూనిస్టులకే సాధ్యమన్నారు.అవకాశవాదులను, అవినీతిపరులను ఓడించాలని ఓటర్లకు పిలుపు నిచ్చారు. సీపీఎం పోటీ చేయని స్థానాలలో వామపక్ష అభ్యర్థులకు మద్దతిస్తున్నామ న్నారు. మిగిలిన స్థానాలలో లౌకిక, ప్రజాస్వామ్య శక్తులను గెలిపించాలన్నారు. సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, కోట గోపి పాల్గొన్నారు.

## ఉపాధి పనులు ప్రారంభించిన సర్పంచ్



బూర్గంపహాడ్ ఫిబ్రవరి 04 (జనంసాక్షి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బర్గంపహాడ్ మండల పరిధిలోని ముసలిమడుగు పంచాయతీ చెరువుసింగారం గ్రామంలో ఈ ఏడాదికి సంబంధించి ఉపాధిహామీ పనులను బుధవారం సర్పంచ్ పూనెం సురేంద్ర, ఉపసర్పంచ్ కుమారితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధి కూలీలతో మాట్లాడుతూ ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలని, కూలీలకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. పనుల ప్రదేశంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు వహించాల న్నారు. పనులకు వెళ్లిన కూలీలకు మెడికల్ కిట్లు, మంచినీరు, టెంటు సదుపాయం కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.

# హాలియా మున్సిపాలిటీలో ఎన్నికల ఏర్పాట్లు పూర్తి

## ○అసిస్టెంట్ జిల్లా ఎన్నికల అధికారి ,మున్సిపల్ కమిషనర్ ఏ. శ్రీనివాస్ రెడ్డి

హాలియా ఫిబ్రవరి 4 జనంసాక్షి: నల్గొండ జిల్లా హాలియా మున్సిపాలిటీలో 2026 సంవత్సరానికి నిర్వహించనున్న రెండో సాధారణ పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తయ్యాయి. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు, జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సూచనల మేరకు ఎన్నికల ఏర్పాట్లు చేపట్టినట్లు అసిస్టెంట్ జిల్లా ఎన్నికల అధికారిమున్సిపల్ కమిషనర్ఏ. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఎన్నికల నిర్వహణలో భాగంగా డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ సెంటర్ ప్రభుత్వ ఐటీఐ కళాశాల అని, పోలింగ్ రోజు తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్ ప్రభుత్వ ఐటీఐ కళాశాల, హాలియా కౌంటింగ్ సెంటర్, శాశ్వత స్ట్రాంగ్ రూమ్ : అవంతీపురం మార్కెట్ యార్డు లో ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.పోలింగ్ అనంతరం ఓట్ల లెక్కింపు కేంద్రంగా, శాశ్వత భద్రతా గదిగా మిర్యాలగూడ లోని అవంతీపురం మార్కెట్ యార్డును నిర్ణయించినట్లు తెలిపారు.పోలింగ్ పూర్తైన వెంటనే అన్ని బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామగ్రిని ముందుగా హాలియాలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఏర్పాటు చేసిన తాత్కాలిక భద్రతా గదికి తరలిస్తారు. అనంతరం ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, జిల్లా ఎన్నికల అధికారుల ఆదేశాల ప్రకారం పూర్తి పోలీస్ బందోబస్తుతో, మూసివేసిన వాహనాల ద్వారా మిర్యాలగూడ అవంతీపురం మార్కెట్ యార్డులోని శాశ్వత భద్రతా గదికి సురక్షితంగా తరలిస్తారని తెలిపారు.ఈ ఏర్పాట్లన్నీ ఎన్నికల కమిషన్ సూచనలు, జిల్లా కలెక్టర్ ఆదేశాలు, భద్రతా అంశాలు, పరిపాలనా సౌలభ్యాలను దృష్టిలో ఉంచుకొని చేపట్టినట్లు పేర్కొన్నారు.ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులు ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు సహకరించాలని అధికారులు కోరారు.



## తెలంగాణ టీచర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ నూతన ఎన్నిక

సూర్యాపేట(జనంసాక్షి): తెలంగాణ రాష్ట్రంలోని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా 30 ఉపాధ్యాయఅధ్యాపక సంఘాలతో కూడిన తెలంగాణ టీచర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. హైదరాబాద్ నాంపల్లిలోని టీఎస్టీటీఎఫ్ కేంద్ర కార్యాలయంలో పీఆర్టీయూ టీజీ రాష్ట్ర అధ్యక్షులు ఎం.చెన్నయ్య అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గాలిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కార్యవర్గంలో సూర్యాపేట జిల్లా నుండి డిప్యూటీ సెక్రటరీ జనరల్ గా చింత జాన్ విల్సన్ ఎన్నికయ్యారు.తన నియామకానికి సహకరించిన రాష్ట్ర నాయకులకు,జిల్లా నాయకులకు జాన్ విల్సన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఉపాధ్యాయుల సంక్షేమం కోసం, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతానని తెలిపారు.